తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY
సంపుటి : 22 సంచిక : 327 | ఆదివారం నవంబర్ 03 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

‘ఫ్యామిలీస్టార్’ ఫొటో ఎడిట్.. ఆగ్రహం వ్యక్తంచేసిన మృణాల్ ఠాకూర్

8 లో..

ఇదండీ..కబురు..



## అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

- తెల్లారితే బూట్ల చప్పుళ్లతో తెల్లారుతున్న తెలంగాణ
- ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు



కబురు, హైదరాబాద్ నవంబర్ 2

కేసీఆఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారంరం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు.

గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపద లోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశుసంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు.

మిగతాద్ది 2 లో

## ఏ భాజపా పాలిత రాష్ట్రంతో పోల్చినా మాదే రికార్డు..

### మోదీ విమర్శలకు రేవంత్ రిప్లై



ప్రధాని మోదీ విమర్శలకు ‘ఎక్స్’ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు. “అధికారంలోకి వచ్చిన 2 రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల సదుపాయాన్ని అమల్లోకి తీసుకొచ్చాం. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు రూ.3433 కోట్లు ఆదా అయింది. ఏడాది కాకముందే దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ అమలు చేశాం. 22 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. ఇందులో భాగంగా కేవలం 25 రోజుల్లోనే రూ.18 వేల కోట్లు జమ చేశాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాం.

కబురు, హైదరాబాద్ నవంబర్ 2

భాజపా పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ ధరలు అధికంగా ఉన్నాయి. తెలంగాణలో రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం. ఇప్పటివరకు 43 లక్షల మందికి సిలిండర్ పథకం ద్వారా లబ్ధి చేకూరింది. అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాం. గ్రూప్స్ పరీక్షలను రెగ్యులర్‌గా నిర్వహిస్తున్నాం. 11 నెలల్లోనే 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టాం. నియామకాల్లో ఏ భాజపా పాలిత రాష్ట్రంతో పోల్చినా మాదే రికార్డు. హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. మూసీ పునరుజ్జీవానికి నడుం బిగించాం. కబ్జాకు గురైన నీటి వనరులను సంరక్షిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ కోసం మాస్టర్ ప్లాన్ ఖరారు చేస్తున్నాం. స్కిల్ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నాం.” అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

అసలేం జరిగిందంటే..

ఆర్థికంగా ఆచరణ సాధ్యమైన హామీలు మాత్రమే ఇవ్వాలని తమ పార్టీ నాయకులకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించిన నేపథ్యంలో ప్రధాని మోదీ తనదైన శైలిలో స్పందించారు.

మిగతాద్ది 2 లో

## ‘నేను నోరు విప్పితే భారాస వాళ్లు ఇబ్బంది పడతారు’



కబురు, హైదరాబాద్ నవంబర్ 2

భారాస నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. “మూసీ ప్రక్షాళన కోసం భారాస ప్రణాళికలు చేయలేదా? ఆ ప్రణాళిక వద్దని నేను చెప్పలేదా? అప్పటి విషయాలన్నీ ఇప్పుడు బయటపెట్టాలా? నేను నోరు విప్పితే భారాస వాళ్లు ఇబ్బంది పడతారు. ఇళ్లు కదల్చకుండా మూసీ ప్రక్షాళన చేస్తే స్వాగతిస్తాం. భారాస విధానాలు స్థిరంగా ఉండాలి. ఆ పార్టీకి జీహెచ్ఎంసీలో ఎక్కువ సీట్లు మా చలవే. ఎంఐఎం మద్దతుతోనే ఎక్కువ సీట్లు వచ్చాయి.

## ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి శుభవార్త

కబురు, హైదరాబాద్ నవంబర్ 2

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కోసం తయారు చేసిన యాప్ పూర్తి అయ్యిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్ చాట్‌లో చెప్పారు. ఫస్ట్ ఫేజ్ లో నాలుగున్నర లక్షల ఇండ్ల పంపిణీ చేయనున్నామన్నారు ఆయన. మరో 4ఏళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. నవంబర్ 6 లేదా 7 నుంచి లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని మంత్రి తెలిపారు. నవంబర్ 20లోపే అర్హులైన లబ్దిదారుల ఫైనల్ లిస్ట్ ఎంపిక






అవుతుందని ఆయన అన్నారు.

నవంబర్ 25 నుంచి గ్రౌండ్ లోకి వెళ్లి పనులు ప్రారంభమైయ్యేలా ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన అన్నారు. కోర్ అర్బన్ తప్పా.. సాధ్యమైనంత వరకు లబ్ధిదారుల చేత ఇండ్ల కట్టడాలు ఉంటాయన్నారు. వారికి నాలుగు విడతల్లో రూ.5లక్షల నిధులు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## కార్తిక మాసంలో శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

### ఆర్టీసీ ఎండీ సజ్జనార్



కబురు, హైదరాబాద్ నవంబర్ 2

కార్తిక మాసంలో ప్రసిద్ధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. శ్రీశైలం, వేములవాడ, ధర్మపురి, కీసరగుట్ట తదితర దేవాలయాలకు హైదరాబాద్ నుంచి స్పెషల్ బస్సులను నడుపుతున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ పనితీరు, కార్తికమాసం ఛాలెంజ్, శబరిమల ఆపరేషన్స్, మహాలక్ష్మి పథకం (మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం) తదితర అంశాలపై హైదరాబాద్ బస్‌భవన్ నుంచి ఉన్నతాధికారులతో ఆయన దృశ్య మాధ్యమ సమీక్ష నిర్వహించారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా పనిచేస్తున్నారు

### - మహేశ్‌కుమార్‌గౌడ్




కబురు, హైదరాబాద్ నవంబర్ 2

నవంబరు 5న జరిగే పీసీసీ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాల్గొంటారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

### వంద రోజుల్లోనే హామీల అమలు అన్నారు..

## 300 రోజులైంది

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీది నెరవేర్చని హామీల కథ అని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డి కేవలం తెలంగాణనే కాదు.. దేశం మొత్తాన్ని తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటని “ఎక్స్” వేదికగా మండిపడ్డారు. భారాస ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 1.61 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తే.. రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని ఆక్షేపించారు.



కబురు, హైదరాబాద్ నవంబర్ 2

ముఖ్యమంత్రి భర్తీ చేసినట్లు చెబుతున్న 50వేల ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహించి, ధ్రువపత్రాల పరిశీలన చేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్‌లో ఉన్న నియామక పత్రాలను మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని పేర్కొన్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇప్పటికీ నోటిఫికేషన్లు కూడా ఇవ్వకపోవడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. డిసెంబర్ 9 లోపే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి సగం మందికి కూడా చేయనిది నిజం కాదా అని నిలదీశారు.

మిగతాది 2లో

## పగలు, పంతాలతో సాధించిదేమిటి?

### : కేంద్ర మంత్రి బండి సంజయ్

కబురు,కరీంనగర్ నవంబర్ 2

పగలు, పంతాలు, రాజకీయ కక్షలతో సాధించేదేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని, ఆ తర్వాత రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసి ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దామని కోరారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.




## కశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదులు ఏరివేత

### ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఆర్మీ

కబురు,న్యూఢిల్లీ, నవంబర్ 2

జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. తాజాగా అనంత్‌నాగ్ జిల్లాలో శనివారం ఉదయం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.



తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# అమెరికా కొత్త ఆంక్షలు!



అనుకున్నది సాధించటం కోసం, మాట వినని దేశాలను దారికి తెచ్చుకోవటం కోసం ఆంక్షల అస్త్రాన్ని ప్రయోగించటం అమెరికాకు అలవాటైన విద్య. దాన్ని సహేతుకంగా వినియోగిస్తున్నామా... ఆశించిన ఫలితాలు వస్తున్నాయా దుష్పరిణామాలు పుట్టుకొస్తున్నాయా అనే ఆలోచన దానికి ఎప్పుడూ రాలేదు. 'ప్రపంచంలో అగ్రజులం, మన మాట చెల్లుబాటు కావాలంతే...' అన్న పట్టింపే అధికం. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధానికి తోడ్పడుతున్నారని ఆరోపిస్తూ ప్రపంచవ్యాప్తంగా 400 సంస్థలపైనా, వ్యక్తులపైనా ఆంక్షలు విధిస్తున్నట్టు అమెరికా విదేశాంగ శాఖ గురువారం ప్రకటించింది. ఇందులో మన దేశానికి సంబంధించి 19 ప్రైవేటు సంస్థలున్నాయి.ఇంకా ఈ జాబితాలో చైనా, మలేసియా, థాయ్‌లాండ్, తుర్కియే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తదితరాలున్నాయి. ఈ దేశాలన్నీ రష్యాకు ఉపకరణాలు, విడిభాగాలు పంపుతున్నాయనీ, వీటితో ఆయుధాలకు పదునుపెట్టుకుని రష్యా ఉక్రెయిన్‌పై దురాక్రమణ యుద్ధం కొనసాగిస్తోందనీ అమెరికా ఆరోపణ. వీటిల్లో ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, విమాన విడిభాగాలూ ఉన్నాయంటున్నది. పరాయి దేశాలపై ఆంక్షలు విధించేందుకు ఏ దేశానికైనా హక్కుంటుంది. కానీ ఆ దేశాలతో ఉన్న స్నేహసంబంధాలూ, ద్వైపాక్షిక ఒప్పందాలూ వగైరా చూసుకోవటం, అంతకుముందు సంబంధిత దేశాలతో చర్చించటం కనీస మర్యాద. అమెరికా ఎప్పుడూ ఈ మర్యాద పాటించిన దాఖలా లేదు.ఎప్పుడూ స్వీయప్రయోజనాలే పరమావధిగా భావించే అమెరికా తన విదేశాంగ విధాన లక్ష్యాలను నెరవేర్చుకోవటానికి ఆంక్షల్ని ఆయుధంగా మలుచుకోవటం పాత కథే. అయితే ఈమధ్యకాలంలో ఇది బాగా ముదిరిందని ఒక అధ్యయనం చెబుతోంది. దాని ప్రకారం మొదటి ప్రపంచయుద్ధానికీ (1914–18), 2000 సంవత్సరానికీ మధ్య అమెరికా 200కు పైగా ఆంక్షలు విధించిందని తేలింది. చిత్రంగా అటు తర్వాత ఈ రెండు దశాబ్దాలపైగా కాలంలో ఈ ఆంక్షలు తొమ్మిదిరెట్లు పెరిగాయని ఆ అధ్యయనం వివరిస్తోంది. అంటే ఎనిమిది దశాబ్దాల కాలంలో అమెరికా విధించిన ఆంక్షల సంఖ్య చాలా స్వల్పం. జాతీయ భద్రత, విదేశాంగ విధానం, ఆర్థికాంశాలు... ఒకటేమిటి అనేకానేక అంశాల విషయంలో ఈ ఆంక్షల జడి పెరిగిపోయింది. క్యూబా, వెనెజులా, ఇరాన్, ఇరాక్ తదితర దేశాలు ఈ ఆంక్షల పర్యవసానాన్ని ఎక్కువగా ఎదుర్కొంటున్నాయి. అసలు అవతలి దేశంనుంచి ఆశిస్తున్నదేమిటో చెప్పకుండానే వీటిని వినియోగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. సాఫల్య వైఫల్యాలను అమెరికా గమనంలోకి తీసుకుంటున్నదా లేదా అనే సంశయం కూడా లేకపోలేదు. ఎందుకంటే ఈ మొత్తం ఆంక్షలవల్ల నెరవేరిన ప్రయోజనాలు ఆశించిన లక్ష్యాల్లో 34 శాతం దాటవన్నది ఆ అధ్యయన సారాంశం. ఈ ఆంక్షలు వికటించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు ఇరాక్‌లో రసాయన ఆయుధాలున్నాయని ప్రపంచాన్ని నమ్మించి ఆ దేశంపై దండెత్తిన అమెరికా అంతకుముందూ ఆ తర్వాత దాన్ని ఆంక్షల చక్రబంధంలో బంధించింది. అందువల్ల పసిపిల్లలకు పాలడబ్బాలు మొదలుకొని ప్రాణావసరమైన ఔషధాల వరకూ ఎన్నో నిత్యావసరాలు కరువై లక్షలమంది మృత్యువాత పడ్డారు. తాను ఆంక్షలు విధించటంతో సరిపెట్టక మిత్రులైన పాశ్చాత్య దేశాలను కలుపుకోవటం అమెరికా విధానం. అంతా అయినాక, ఇరాక్ పాలకుడు సద్దాం హుస్సేన్ ఉసురు తీశాక అక్కడ రసాయన ఆయుధాలున్నాయనటం పచ్చి అబద్ధమని తేలింది. మరి లక్షలమంది జనం ఉసురు తీసిన పాపం ఎవరిది? ఇరాన్‌లో సరేసరి... అక్కడ తన అనుకూలుడైన ఇరాన్ షా పదవీ భ్రష్టుడైంది మొదలుకొని ఆంక్షల పరంపర కొనసాగిస్తూనే ఉంది. ఇందువల్ల మన దేశం సైతం ఆర్థికంగా ఎంతో నష్టపోవాల్సి వచ్చింది. అందుకే ఈ అర్థరహిత ఆంక్షల్ని దాటుకుని, నష్టం కనిష్ట స్థాయిలో ఉండేలా తెలివిగా వ్యవహరించే దేశాల సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. ఉదాహరణకు 2017%–%2021 మధ్య యూరప్ దేశాలకు రష్యాతో ఉన్న వాణిజ్యం ఉక్రెయిన్ యుద్ధం తర్వాత 5 శాతం తగ్గింది. అదే సమయంలో రష్యాకు ఆర్మేనియా, యూఏఈ, కజఖ్‌స్తాన్, ఉజ్బెకిస్తాన్, హాంకాంగ్‌లతో వాణిజ్యం పెరిగింది. మరోపక్క ఈ దేశాలన్నిటితో యూరప్ దేశాల వాణిజ్యం ఎన్నో రెట్లు పెరిగింది. అంటే రష్యానుంచి కొనుగోలు చేస్తున్న సరుకంతా ఈ దేశాలు యూరప్ దేశాలకు తరలిస్తున్నాయి. ఇక ఆంక్షల ప్రయోజనం ఏం నెరవేరినట్టు? రష్యా నుంచి మన ముడి చమురు దిగుమతులు భారీగా పెరగటం, యూరప్ దేశాలకు శుద్ధిచేసిన చమురునూ, గ్యాస్‌నూ మన దేశం విక్రయించటం ఇటీవలి ముచ్చట.అసలు ఆంక్షల వల్ల ఒరిగేది లేకపోగా నష్టం ఉంటుందని అమెరికా గుర్తించకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. భారత్ మిత్రదేశం. అసలే అమెరికాలో స్థిరపడిన ఖలిస్తానీ వేర్పాటువాద నాయకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర విషయంలో ఇటీవల సంబంధాలు దెబ్బతిన్నాయి. అవి మరింత దిగజారేలా ఆంక్షలకు దిగటం నిజంగా ప్రయోజనాన్ని ఆశించా లేక నాలుగురోజుల్లో జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో గొప్పలు చాటుకోవటానికా అన్నది అర్థంకాని విషయం. ఒకపక్క ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను నిలువరించటం కోసమని తనకు తోచినట్టు చేసుకుపోతున్న అమెరికా... గాజా, వెస్ట్‌బ్యాంక్, లెబనాన్‌లలో రోజూ వందలమందిని హతమారుస్తున్న ఇజ్రాయెల్ విషయంలో ఎందుకు నోరెత్తటం లేదు? తనవరకూ అమలు చేసుకుంటూ పోతానంటే అమెరికా విధించిన ఆంక్షలపై ఎవరికీ పెద్దగా అభ్యంతరం ఉండదు. కానీ అదే పని అందరూ చేయాలని శాసించటం తెలివితక్కువతనం. ఈ ఇంగితజ్ఞానం అమెరికాకు ఎప్పటికి అలవడుతుందో?!

# ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి శుభవార్త

మొదటిపేజీ తరువాయి

ఇంటి స్థలం ఉన్నవాళ్లకు రూ.5లక్షలు, లేని వాళ్లకు 75 గజాల జాగలో ఇందిరమ్మ ఇట్లు కట్టిస్తామని ఆయన అన్నారు. హౌసింగ్ డిపార్ట్మెంట్ పూర్తిగా కూలిపోయిందని.. ఇప్పుడు మళ్లీ పునరుద్ధరణ చేస్తున్నామని ఆయన తెలిపారు. హౌసింగ్ డిపార్ట్మెంట్ లలో సిబ్బంది కొరత ఉంది. గ్రామ సభలు పెట్టి పెద్దల్లో బహుపేదలకు మొదటి దశ ఇండ్ల పంపిణీ చేస్తామన అన్నారు రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి. రాజకీయ ప్రమేయం లేకుండా ఇండ్ల పంపిణీ ఉంటుంది. పార్టీలతో సంబంధం లేకుండా నిజమైన పేదలకు న్యాయం చేస్తాం. ఇందిరమ్మ కమిటీ అయినా, ఎమ్మెల్యే అయినా లబ్ధిదారుని ఎంపిక ఎమ్మార్వో నిర్ధారణ చేయాల్సిందే అని ఆయన వివరించారు.ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. గ్రీన్ చానెల్ లో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ జరుగుతుందని చెప్పుకొచ్చారు ఆయన. ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభంలో రూ.లక్ష, ఫిల్లర్స్ రూ.1.25 లక్షలు, స్లాబ్ కట్టేటప్పుడు రూ.1.75 లక్షలు, తర్వాత ఇళ్లు పూర్తి అయ్యాక రూ.1లక్ష డెరెక్ట్ గా లబ్ధిదారుని అకౌంట్లో జమ చేస్తామని అన్నారు. లబ్ధి ఎంపికలో రేషన్ కార్డు తప్పనిసరి కాదని తేల్చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభానికి కేంద్ర మంత్రులను ఆహ్వానిస్తామని మంత్రి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందుతుంది అనే సంకేతాలు ఇప్పటి వరకు ఉన్నాయి. కేంద్రం నుంచి నిదులు ఇస్తే మంచిది.. లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇండ్లను కట్టిస్తామని తెలియజేశారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా పనిచేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే కులగణనపై రాహుల్‌గాంధీ వివరాలు తీసుకుంటారని వెల్లడించారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు."ప్రధాని మోదీ ఎప్పుడూ వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయరు. కానీ, విమర్శలను కూడా రాహుల్‌గాంధీ పాజిటివ్‌గా తీసుకుంటారు. కులగణన కోసం కనెక్టింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశాం. ఎమ్మెల్యేలు ఇన్‌ఛార్జిలుగా వెళ్తారు. కులగణన విషయంలో రాహుల్‌గాంధీ చిత్తశుద్ధితో ఉన్నారు. వంచించిన కేసీఆర్‌ను దించి ప్రజలు మాకు అధికారం కట్టబెట్టారు. సీఎం, మంత్రులు, పార్టీ నేతలు ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలు కోరుకున్న విధంగా ప్రజా పాలన అందిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సజావుగా నడుస్తోంది. మహేశ్వర్‌రెడ్డికి బీజేఎల్పీ నాయకుడిగా భాజపాలో దక్కుతున్న గౌరవమేంటో ఆలోచించుకోవాలి. భాజపా కార్యాలయంలో ఆయనకు కుర్చీలేదు, ఒక స్థానం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామిక స్వేచ్ఛ.. ఏ ఇతర పార్టీలోనూ లేదు. భాజపాలో అంతకన్నా లేదు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

## కశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదులు ఏరివేత ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఆర్మీ

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో హల్కన్ గలి ప్రాంతంలో భద్రతా బలగాలు, స్థానిక పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులకు భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. కాగా, కశ్మీర్ లోయలో శుక్రవారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన వలస కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన చేసిన విషయం తెలిసిందే. ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు కార్మికులు చనిపోగా.. ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిని శ్రీనగర్‌లోని జేవీసీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భద్రతా బలగాలు కశ్మీర్ లోయలో ఉగ్రవాదుల కోసం తీవ్రంగా గాలింపు చేపడుతున్నారు. మరోవైపు శనివారం ఉదయం నుంచి శ్రీనగర్‌లోని ఖాన్యార్ ప్రాంతంలో తుపాకుల మోత మోగుతోంది. ఇక్కడ ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నట్లు కశ్మీర్ జోన్ పోలీసులు తెలిపారు. శుక్రవారం యూపీకి చెందిన ఇద్దరు వలస కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా ఆ ప్రాంతంలో కార్డన్‌సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. అప్రమత్తమైన భారత దళాలు.. వారిపై ఎదురు కాల్పులకు దిగారు. ప్రస్తుతం అక్కడ ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటి వరకూ ఇరువైపులా ఎలాంటి ప్రాణ నష్టం జరిగినట్లు నివేదికలు లేవని వెల్లడించారు.

## పగలు, పంతాలతో సాధించిదేమిటి? : కేంద్ర మంత్రి బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నడూ ప్రోటోకాల్ పాటించలేదని, కేంద్రం మంజూరు చేసిన నిధులను కూడా దారి మళ్లించిందని మండిపడ్డారు.కమీషన్ల, పేరు ప్రఖ్యాతలకే ప్రాధాన్యమిచ్చిందే తప్ప నిబంధనల ప్రకారం పనిచేయలేదని, అధికారులను కూడా పని చేసుకోనివ్వలేదని అన్నారు. మల్యాల నుంచి కాచారం వరకు రోడ్డు విస్తరణ కోసం రూ.25 కోట్ల నిధులు ఇచ్చినందుకు ప్రధాని మోదీకి, నితిన్ గడ్కారీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మోదీ హయాంలో రాష్ట్రానికి అత్యధిక సీఆర్‌ఐఎఫ్ నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గొడవలు పక్కనపెట్టి రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# నల్గొండలో ట్రాఫిక్ కానిస్టేబుల్ సూసైడ్



నల్లగొండ : జిల్లా కేంద్రంలోని ఓ అపార్ట్‌మెంట్ లో ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. నల్గొండలోని పూజిత అపార్టుమెంట్ లో రవిశంకర్ అనే ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆత్మహత్య శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కలకురి రవిశంకర్ యాదగిరి గుట్టలో విధులు నిర్వహిస్తున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు, పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

వంద రోజుల్లోనే హామీల అమలు అన్నారు..

# 300 రోజులైంది

మొదటిపేజీ తరువాయి

"పింఛను రూ.4వేలకు పెంచుతామని హామీ ఇచ్చి 11 నెలలైనా అమలు చేయకపోవడం వాస్తవం కాదా?. 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చి ఇంకా అమలు చేయలేదు. విద్యా భరోసా కింద ఒక్కో విద్యార్థికి రూ.5లక్షలు ఇస్తామని ఇంకా ఇవ్వలేదు. అన్ని పంటలకూ బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం ప్రీమియం బియ్యం రకాలకు మాత్రమే పరిమితమయ్యారు. కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం హామీ ఇంకా నెరవేర్చలేదు. విద్యార్థినులకు ఎలక్ట్రిక్ వాహనాలు ఇంకా ఇవ్వలేదు. వంద రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తామన్న కాంగ్రెస్.. 300 రోజులు గడచిపోయినా అమలు చేయడంలో విఫలమైంది" అని హరీశ్‌రావు ఆక్షేపించారు.

# అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

మొదటిపేజీ తరువాయి

ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో కళ్లెంవేశామని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏ భాజపా పాలిత రాష్ట్రంతో పోల్చినా మాదే రికార్డు..

మొదటిపేజీ తరువాయి

బూటకపు హామీలతో కాంగ్రెస్ చాలాచోట్ల ప్రజల ముందు దోషిగా నిలబడిందని, అందుకే వాస్తవాలను ఆ పార్టీ ఇపుడిపుడే గ్రహిస్తోందని శుక్రవారం ప్రధాని వరుస ట్వీట్లతో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణల్లో అభివృద్ధి కుంటుపడి, ఆర్థిక పరిస్థితి దిగజారిందని ప్రధాని విమర్శించారు. అంతర్గత రాజకీయాలు, దోపిడీలో బిజీగా ఉన్న కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను సైతం ఉపసంహరించుకొంటున్నట్లు ఆరోపించారు. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదని, తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన రుణమాఫీ అమలు కోసం రైతులు ఎదురుచూస్తున్నారని మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉత్తుత్తి హామీల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని కోరారు. ఈ విమర్శల నేపథ్యంలో శనివారం తాజాగా రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

## 'నేను నోరు విప్పితే భారాస వాళ్లు ఇబ్బంది పడతారు'

మొదటిపేజీ తరువాయి

24 మందిని మార్చి ఉంటే భారాస మళ్లీ గెలిచేది. అప్పట్లో ఆ పార్టీ నేతలకు అహంకారం ఉండేది.ఎక్కువ మంది సంతానం ఉండాలని చంద్రబాబు, స్టాలిన్ అంటున్నారు. అదే విషయాన్ని నేను చెప్పి ఉంటే రాద్ధాంతం చేసేవారు. దక్షిణ భారత్‌లో జననాల రేటు తక్కువగా ఉందని చంద్రబాబు గుర్తించారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి నష్టం. అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది. బాగా పనిచేసిన రాష్ట్రాలను ప్రోత్సహించకుండా శిక్షిస్తే ఏం లాభం?" అని అసదుద్దీన్ ప్రశ్నించారు.

# కార్తిక మాసంలో శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీకి కార్తిక మాసం, శబరిమల ఆపరేషన్స్ ఎంతో కీలకమని, భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆది, సోమవారాలు శైవక్షేత్రాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ నెల 15న కార్తిక పౌర్ణమి నేపథ్యంలో తమిళనాడులోని అరుణాచలం వెళ్లే భక్తులకు ప్రత్యేక ప్యాకేజీ అందిస్తున్నామని సజ్జనార్ తెలిపారు. ఏపీలోని పంచారామ క్షేత్రాలకు ప్రతి సోమవారం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను %స్త్రంతీ‌షఎబం.ఱఅ% వెబ్‌సైట్‌లో చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040–69440000, 040–23450033 సంప్రదించాలన్నారు. బస్ ఆన్ కాంట్రాక్ట్ (బీవోసీ) ఛార్జీలు తగ్గించినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. అద్దె ప్రాతిపదికన తీసుకునే ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించినట్లు పేర్కొన్నారు. పల్లె వెలుగు బస్సుకు కిలోమీటర్‌కు రూ.11, ఎక్స్‌ప్రెస్ రూ.7, డిలక్స్ రూ.8 , సూపర్ లగ్జరీకి రూ.6, రాజధానికి రూ.7 వరకు తగ్గించినట్లు చెప్పారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పక్కాగా చేపట్టాలి....

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కబురు న్యూస్ రామారెడ్డి నవంబర్ 2**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం పక్కాగా వేయాలని, ధాన్యంలో చెత్త లేకుండా ధాన్యాన్ని శుభ్రపరచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రామారెడ్డి మండలంలోని పోసానిపేట్ గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యంను శుభ్ర పరచాలని, అలాగే 40 కిలోల 600 గ్రాముల ధాన్యం బస్తాలో నింపి పక్కాగా తూకం వేయాలని, కొనుగోలు కేంద్రంలో రైతులకు సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రాం మోహన్, మానిటరింగ్ అధికారి సాయిలు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్







**కబురు న్యూస్,నిజామాబాద్ రూరల్,నవంబర్ 02 :**
ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు.ఇందల్వాయి మండల కేంద్రంతో పాటు,ధర్పల్లి మండలం ఎల్లారెడ్డిపల్లిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు.రైతుల సౌకర్యార్థం కేంద్రాలలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు.కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు.ధాన్యం విక్రయించిన రైతులకు త్వరితగతిన బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్ లో వెంటదివెంట వివరాలు నమోదు చేయాలని సూచించారు.కొత్తగా ట్యాబ్ లు కేటాయించబడిన కేంద్రాల నిర్వాహకులు తక్షణమే డివైస్ మ్యాపింగ్ చేసుకోవాలని అన్నారు.ఎలాంటి గందరగోళం,పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు.అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ,ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు.రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి,లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని,కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్,అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు.అన్ని కేంద్రాలకు సరిపడా గన్నీ బ్యాగులు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీ.ఎం అంబదాస్ రాజేశ్వర్,డీసీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఇంటింటి సర్వే కోసం ఎన్యుమారేటర్లను నియమించుకోవాలి... జిల్లా కలెక్టర్






**కబురు న్యూస్ కామారెడ్డి నవంబర్ 2**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే కోసం అవసరమైన ఎన్యుమరేటర్ లను నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6 న ప్రారంభం కానున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో భాగంగా అవసరమైన ఎన్యుమరేటర్ లుగా ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులను నియమించుకోవచ్చన్నారు. ఎన్యుమరేటర్ లకు నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్యుమరేటర్ లకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రొజెక్టర్ ఏర్పాటుచేసి నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, జడ్పీ సిఈఓ చందర్, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీఒలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి...

# కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్





**- చెరువులో చేప విత్తనాలు వదిలిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్**



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 2**
మత్స్యకారుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. బాన్సువాడ మండలంలోని తాడు కోల్ గ్రామంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం చే 100% సబ్సిడీతో అందించే చేప విత్తనాలను ఊర చెరువులో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ స్థానిక నాయకులతో కలిసి చేప విత్తనాలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు దళారుల దోపిడితో నష్టపోతున్నారని, మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం 100% సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతుందని, మత్స్యకారులు దళారులకు చేపలను అమ్మి నష్టపోవద్దన్నారు. చేపలు తినడం వల్ల పౌష్టికాహారం లభిస్తుందని, మత్స్యకారులు చేపలను కాపాడుకోవాలన్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలెక్, ఎంపీడీవో బషీరుద్దీన్, సొసైటీ చైర్మన్ గంగుల గంగారం, వైస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి , నాయకులు గోపాల్ రెడ్డి, కుమ్మరి రాజు, వెంకటరెడ్డి, లక్ష్మా గౌడ్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, మత్స్యశాఖ అధికారి డోలి సింగ్, మత్స్యకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో మన్మధ స్వామి యాత్ర ప్రారంభం...







**కబురు న్యూస్,బోధన్ నవంబర్02..**
బోధన్ పట్టణంలోని జంగంగల్లీ లో గల పురాణే (పొడయ్య) మఠం నుండి శ్రీక్షేత్ర కపిలధార్ మన్మథ్ స్వామి 15వ మహా పాదయాత్ర ప్రారంభించారు. శ్రీక్షేత్ర కపిలధార్ పుణ్యక్షేత్ర మన్మథ్ స్వామి దివ్య జిత్త స్మారక దర్శనం కొరకు నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ వీరశైవ జంగమ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో సుంకిని సిద్దేశ్వర మహారాజ్, మల్లికార్జున్ అప్ప, సంతోష్ మహారాజ్ ల సౌజన్యంతో పురాణే మఠం నిర్వాహకులు పురాణే అజయ్ కుమార్ నేతృత్వంలో 15వ మహాపాదయాత్ర భక్తి శ్రద్దలతో శనివారం ప్రారంభించారు. ఈ పాదయాత్ర కార్తీక మాసంలో ప్రారంభమై పౌర్ణమి నాటికి మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో గల మాంజర్ సొంబాలో గల వీరశైవ గురువు మన్మథ్ స్వామి దివ్య స్మారకాన్ని దర్శించే వరకు 15 రోజుల పాటు భక్తుల భజనలతో, కీర్తనలతో, కోలాటాలతో ముందుకు సాగనుంది. పాదయాత్ర బోధన్ లో ప్రారంభమై నాగన్ పల్లి, సాలూర, ఖాజాపూర్, హున్సా, కొల్లూరు మీదుగా సుంకిని కి చేరుకుంటుంది. ఈ సందర్భంగా యాత్ర నిర్వాహకులు పురాణే అజయ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీరశైవ జంగమ లింగాయత్ ప్రముఖులు విఆర్ దేశాయ్, శ్యామ్ రావు, శివకుమార్ అప్ప, నర్సింగ్ అప్ప, శంకర్ అప్ప, పొడయ్య రాజేందర్, గంగాధరప్ప, విట్టల్ అప్ప, లక్ష్మణ్ పటేల్, యాదవ్ రావు పటేల్, నాగభూషణం పటేల్, పురాణే దిలీప్ కుమార్, మహిళా భక్తులు కమలా బాయ్, ప్రభావతి, చంద్రకళ, గోదావరి, గంగాసాగర్, జయశ్రీ, లావణ్య, భక్తులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపాలిటీ పై కాషాయపు జెండా ఎగురవేద్ధాం...

**- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**






కబురు న్యూస్ కామారెడ్డి నవంబర్ 2
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కామారెడ్డి మున్సిపాలిటీ పై కాషాయపు జెండా ఎగరవేద్దామని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు..శనివారం బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఇప్పటినుండే క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.మున్సిపల్ ఎన్నికలలో 49 వార్డులలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.అవినీతి రహిత కామారెడ్డి కోసం ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని ,అందుకు అనుగుణంగా పార్టీ కార్యకర్తలు లక్ష్యంతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ లు శ్రీకాంత్ శ్రీనివాస్, నరేందర్, నాయకులు సంతోష్, వేణు, ప్రతాప్, శ్రీకాంత్ నేహల్, రవీందర్, రాజు, రఘు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి... కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్





**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 2**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ధాన్యం తరలింపు జాప్యం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. శనివారం బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ మండలానికి సంబంధించి 11 రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుండి ధాన్యాన్ని సేకరించి మిల్లులకు పంపడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వంపై నిందలు మోపేందుకు ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నిస్తుంటాయని, దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గంగుల గంగారం, వైస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఏఈఓ రాణి,గోపాల్ రెడ్డి, కుమ్మరి రాజు, లక్ష్మా గౌడ్, విట్టల్ రెడ్డి, సొసైటీ కార్యదర్శి కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వేకు అన్ని విధాలుగా సన్నద్ధం





– కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...

**కబురు న్యూస్,నిజామాబాద్,నవంబర్ 02 :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక, సామాజిక,రాజకీయ,విద్య, ఉపాధి,కుల వివరాల సేకరణకై ఈ నెల 06 నుండి చేపట్టనున్న ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అధికారులను,క్షేత్రస్థాయి సిబ్బందిని అన్ని విధాలుగా సన్నద్ధం చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.ఇంటింటి సర్వే ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.నిర్ణీత కాల వ్యవధి లోపు ఇళ్ల జాబితా (హౌజ్ లిస్టింగ్) రూపకల్పన ప్రక్రియను పూర్తి చేసి ఎన్యుమరేషన్ బ్లాక్ లను పక్కాగా గుర్తించాలన్నారు.తదనుగుణంగా పూర్తిస్థాయిలో ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లు,డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని సూచించారు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వేలో భాగస్వాములు చేయాలని,ఏకకాలంలో సర్వే, డేటా ఎంట్రీ సమాంతరంగా జరిగేలా చొరవ చూపాలన్నారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,ఏ ఒక్క నివాస గృహం సైతం తప్పిపోకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులు మధ్యాహ్నం ఒంటి గంట అనంతరం సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సర్వే సందర్భంగా సేకరించిన ఆయా కుటుంబాల స్థితిగతులకు సంబంధించిన వివరాలను వెంటదివెంట ఆన్లైన్ లో నిక్షిప్తం చేసేలా సరిపడా సంఖ్యలో డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందన్నారు.ఎన్యుమరేటర్లు, పర్యవేక్షకులు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించామని, జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాల్లో పక్కాగా సర్వే నిర్వహించేలా సన్నద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు.వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమై ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై కీలక సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు,గందరగోళానికి తావులేకుండా ఎన్యూమరేటర్లు పక్కాగా సర్వే నిర్వహిస్తూ,ఆయా కుటుంబాలకు సంబంధించిన సమగ్ర వివరాలు సేకరించేలా చూడాలన్నారు.సూపర్వైజర్లు సర్వే తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ,ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను నిశితంగా పరిశీలించాలని,తప్పులు లేకుండా ఆన్లైన్లో వాటిని నమోదు చేయించాలని అన్నారు.క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ,ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,డీఈఓ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి









– పలు కుటుంబాలను పరామర్శించిన పార్టీ ఇంచార్జ్ ఏనుగు

**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 2** బాన్సువాడ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. శనివారం బాన్సువాడ పట్టణంలోని టీచర్స్ కాలనీలో తునికి పల్లి శ్రీనివాస్ రెడ్డి తండ్రి బాల్రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం తగిలేపల్లి, శ్రీనగర్ గ్రామంలోని కార్యకర్త కోనేరు సురేష్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా కార్యకర్తలు రైతులకు అండగా ఉండాలన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం బాన్సువాడ మండలంలోని హాన్మాజీపేట గ్రామనికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు భాను గౌడ్ నివాసానికి వెళ్లిన పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి కి పార్టీ కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డిని హన్మజీపేట కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పిటిసి కొత్తకొండ భాస్కర్, ప్రతాప్ సింగ్,మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, మాజీ సర్పంచ్ బోనాల సుభాష్,వెంక గౌడ్, ప్రవీణ్ గౌడ్, భాను గౌడ్, బోనాల సాయిలు, సంజీవులు, శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పగలు...పంతాలతో సాధించిదేమిటి....?

- కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం..
- ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దాం..
- గత పాలనలో ప్రోటోకాల్ పాటించలే...
- కమీషన్లకు కక్కుర్తి పడి కేంద్ర నిధులను డైవర్ట్ చేశారు...
- మోదీ హయాంలో రాష్ట్రానికి అత్యధిక సీఆర్ఐఎఫ్ నిధులు..
- గడ్కరీకి ప్రత్యేక కృతజ్ఞతలు..
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..
- మల్యాల నుండి కాచారం వరకు రూ.25 కోట్లతో డబుల్ లేన్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన
- కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంసహా కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల హాజరు...





**కబురు న్యూస్ శంకరపట్నం నవంబర్ 2** ఎన్నికల వరకే రాజకీయాలు. ఆ తరువాత రాజకీయాలకు అతీతంగా ప్రజాభివృద్ధి కార్యక్రమాల కోసం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ ప్రోటోకాల్ పాటించలేదని, కేంద్రం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించిందని మండిపడ్డారు. నాటి ప్రభుత్వం కమీషన్లు, పేరు ప్రఖ్యాతలకే ప్రాధాన్యమిచ్చిందే తప్ప నిబంధనల ప్రకారం పనిచేయలేదని, అధికారులను కూడా పనిచేసుకోనివ్వలేదని అన్నారు. శనివారం చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కేంద్రానికి విచ్చేసిన బండి సంజయ్ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభతో కలిసి రూ.25 కోట్ల వ్యయంతో మల్యాల చౌరస్తా నుండి కాచారం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.అందరికీ నమస్కారం.... చాలా రోజుల తరువాత ప్రోటోకాల్ ను పాటించడం కన్పించింది. ఇది మంచి వాతావరణం. అధికారులు కూడా ఆనందంగా ఉన్నారు. గతంలో ఎట్లుందో మీరు చూశారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రోటోకాల్ పాటించలే. నిబంధనలను ఉల్లంఘించు. కమీషన్లకే పరిమితమై పనులు చేయలే. నిబంధనలు పాటించలే. అధికారులను కూడా పని చేయకుండా ఒత్తిడి తెచ్చారు. పేరు ప్రఖ్యాతులకే బీఆర్ఎస్ ప్రాధాన్యతనిచ్చింది. కమీషన్లు దండుకున్నారు. గతంలో కేంద్రం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించారు.రోడ్డు విస్తరణ కోసం నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, నితిన్ గడ్కారీలకు సంజయ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి గడ్కరీ అత్యధిక నిధులు మంజూరు చేశారని, తెలంగాణ రాష్ట్రానికి అత్యధికంగా సీఆర్ఐఎఫ్ నిధులు కేటాయించారని గుర్తు చేశారు.రాజకీయాలకు అతీతంగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క, జిల్లా, మండల బిజెపి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

### జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 2** బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామ చెరువులో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా అందజేసిన చేప పిల్లలను శనివారం జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు గాదం సత్యనారాయణ చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కార్మికులకు అండగా ఉంటుందని, 100% సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను అందించడంతో మత్స్యకారులకు ఉపాధి కల్పించడంతోపాటు జీవనోపాధికి ఎంతో తోడ్పాటు అందించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య అధికారి డోలిసింగ్, నాయకులు బసవరాజ్, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు చట్టాలపై శిక్షణ తరగతులు...



**కబురు న్యూస్,బోధన్ నవంబర్02..** రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీ నరసయ్య ల ఆదేశాల మేరకు బోధన్ కోర్టు ప్రాంగణంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. శనివారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భారతీయ న్యాయ సంహిత చట్టం 2023, భారతీయ నాగరిక సురక్ష



సంహిత 2023 చట్టం గురించి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్ రావు, భారతీయ సాక్ష్య అదినియం న్యాయం 2023 గురించి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య లు క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బోధన్ సీఐ వెంకట నారాయణ, రుద్రూర్ ఎస్ఐ సాయన్న, రెంజల్ ఎస్ఐ పి.సాయన్న, కోటగిరి ఎస్ఐ జి.సందీప్, ఫారెస్ట్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు కోర్టు పోలీస్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



**కబురు న్యూస్ జుక్కల్ నవంబర్ 2** రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాదులోని వారి నివాసంలో శనివారం జుక్కల్ ఎమ్మెల్యే తోటా మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు నియోజకవర్గంలో అన్యాక్రాంతం ఆయన దేవాలయ భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకొని దేవాలయాలకు అప్పగించాలని, దేవాలయ భూములలో పామాయిల్ మొక్కల పెంపకాన్ని చేపట్టి దేవాలయాలకు ఆదాయాన్ని సమకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రికి విజ్ఞప్తి చేయగా ఆమె సానుకూలంగా స్పందించారన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...



**కబురు న్యూస్,బోధన్ నవంబర్02..** బోధన్ మండలంలోని ఊట్పల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. శనివారం ఊట్పల్లి గ్రామానికి చెందిన భాదిత కుటుంబ సభ్యులు సురేష్ నాయక్ కు 54,000, సుశీల కు 24,000, ఆరిఫ్ మహమ్మద్ కు 12,500 రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందించారు. అనంతరం రాజీవ్ నగర్ తండా కు చెందిన భాదితులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అద్యక్షులు నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి దాస్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టప్పా సాయిలు, బల్లేపు నర్సయ్య, జమీల్, ఆసిఫ్, విశ్వనాథ్, రవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...
- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను గుర్తించాలి...
- తాలు పేరుతో కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టీకరణ...
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం సేకరణపై కలెక్టర్లతో సమీక్ష...



**కబురు న్యూస్,నిజామాబాద్,నవంబర్ 02 :**
జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో తక్షణమే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా,ధాన్యం సేకరణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ సూచనలు చేశారు.ఈ సందర్భంగా,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని,ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం సేకరణ జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని గుర్తు చేశారు.సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు,క్యాలిపర్స్ ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన సమకూర్చాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం ధాన్యంతో కలువకుండా చూడాలని,సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు రకం ధాన్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.కాగా,తాలు,తప్ప పేరుతొ రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలలో కోతలు అమలు చేయకుండా చూడాలని,కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాతే కాంటా చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చేలా వారికి అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు.






జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లను ముందస్తుగానే గుర్తించాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు వీలుగా ప్రత్యేక ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,నిజామాబాద్ జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం అయ్యిందని,అవసరమైన అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ప్రక్రియ కూడా ప్రారంభం అయ్యిందని,జిల్లాలో 90 మిల్లులు అండర్ టేకింగ్ ఇచ్చాయని మంత్రి దృష్టికి తేగా,కలెక్టర్ ను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఇదే తరహా చొరవ చూపుతూ ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తిస్థాయిలో విజయవంతంగా జరిపించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,సబ్ కలెక్టర్ వికాస్ మహతో,ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్,డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీ.ఎం రమేష్, డీసీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,మెప్మా పీ.డీ రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారిణి గంగవ్వ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయ బృందం...



- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని బిందు

**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 2**
బాన్సువాడ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని బిందు 68వ జాతీయ పాఠశాల పోటీలలో జిల్లాస్థాయి పరుగు పందెం పోటీలలో 200 మీటర్ల పరుగులు బంగారు పతకం, 400 మీటర్లలో వెండి పథకాన్ని సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిని శనివారం పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గ్రామానికి ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజేశ్వర్, హన్మండ్లు, ప్రవీణ్ కుమార్, శంకర్, విఠల్ రెడ్డి, పుష్పలత ,నజీమా బేగం, నయన్ కుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వెంటనే ప్రారంభిస్తాం...
## ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి



**కబురు న్యూస్ కామారెడ్డి నవంబర్ 2**
నియోజకవర్గంలో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఆలస్యమైనప్పటికీ, అకాల వర్షాల వల్ల రైతులకు ఏర్పడ్డ సమస్యలపై జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం అవుతుందని హమాలీల సమస్యలపై ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, రైతులు అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు పోవాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రతివారం సమీక్ష చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకొని వారికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సంగం గ్రామంలో ట్రాక్టర్ పై నుండి పడి వ్యక్తి మృతి...

**కబురు న్యూస్,బోధన్ నవంబర్02..**
ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పై నుండి కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం బోధన్ మండలంలోని సంగం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా పాత వర్ని గ్రామం నుండి కూలీ పనుల నిమిత్తం పలువురు కూలీలు ట్రాక్టర్ పై బోధన్ మండలంలోని భవానిపేట్ గ్రామం వైపు వెళ్తున్నారు. పాత వర్నికి చెందిన కాశీరాం(45) అనే వ్యక్తి నడుస్తున్న ట్రాక్టర్ ట్రాలికి మధ్యలో ఉన్న రాడ్డు పై నిల్చున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పై నుండి జారి కింద పడ్డ కాశీరాం ట్రాలీ వెనుక చక్రాల కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ మచందర్ రెడ్డి తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే

- రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలి

**కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా నవంబర్02..**
తెలంగాణ రాష్ట్రంలో నేడు రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను నేరుగా ప్రభుత్వం కొనే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకే దక్కుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమ నేత జి. వెంకటేశం గౌడ్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి ఆయన స్వాగతిస్తూ, పత్రికా ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా జి. వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతులు కష్టాలకు గురి కావద్దని.. గత పాలకుల బానిసత్వం పోయి నేరుగా ప్రభుత్వానికి రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. గత 10 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు దేశంలోనే మరే రాష్ట్రంలో అందించలేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిందని అన్నారు.

## భక్తి శ్రద్ధలతో జమ్మికుంట పట్టణంలో గ్యారిమి షరీఫ్( జెండా) పండుగ వేడుకలు

**కబురు న్యూస్, జమ్మికుంట నవంబర్ 2**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పాత వ్యవసాయ మార్కెట్ వెనకాల గ్యారిమి షరీఫ్ జెండా పండుగను ముస్లింల అతి పవిత్రమైన మాసం రబ్బి ఉల్ సానిలో ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగలలో గ్యారిమి షరీఫ్ కు ప్రత్యేక స్థానం ఉంది... క్రీ,,శ,, 1078( 1రంజాన్ 471 హిజ్రి) సంవత్సరంలో ఇరాక్ దేశంలోని
జిలాన్ గ్రామంలో హజ్రత్ అబుసాలెహ్ మూసా మరియు సయ్యదా అబుల్ ఖైర్ ఫాతిమా దంపతులకు హజ్రత్ గౌసే ఆజమ్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని రహ్మతుల్లా అలై అనే కుమారుడు జన్మించాడు. చిన్న తనంలోనే తండ్రి పోగొట్టుకున్న హజ్రత్ గౌసే ఆజమ్ తల్లి సంరక్షణలో పెరిగి అల్లాహ్ సందేశాలు, ఖురాన్ బోధనలను తల్లి వద్దే నేర్చుకున్నారు. 18 సం"ల వయసులో ఆధ్యాత్మిక చదువు కోసం ఆ రోజుల్లో చదువుల నిలయంగా పిలువబడే బాగ్దాద్ నగరానికి చేరుకొని బాగ్దాద్ లో విద్యను అభ్యసిస్తూ అల్లాహ్ సందేశాలను ఇస్లాం బోధనలు ఖురాన్ లోని సూక్తులను ప్రజలకు తెలియజేస్తూ తాను నేర్చుకున్న విద్యాబుద్ధులను ఇతరులకు బోధిస్తు అల్లాహ్ వద్ద మహబుబె సుభాని గా పిలువబడ్డారు. ఆయన





జీవితకాలంలో ప్రదర్శించిన మహిమలు బాధితుల పట్ల చూపిన కరుణ దయ వల్ల ఎందరో సుఖజీవనం గడపగలిగారు.
హజ్రత్ గౌసే ఆజమ్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని క్రీ.శ. 1167(11 రబ్బి ఉల్ సాని561 హిజ్రీ)లో భగవంతుడిలో లీనమైనారు. ఆయన స్మారకార్థం ప్రతి సంవత్సరం
ముస్లింలు జరుపుకునే పండుగే గ్యారీమీ షరీఫ్....గ్యారీమీ షరీఫ్ వేడుకలు సందర్భంగా జమ్మికుంట పట్టణంలో శనివారం రోజున సాయంత్రం ఫాతేహఖ్వాని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జెండా ఊరేగింపు చేసి హజ్రత్ గౌసే ఆజమ్ దస్తగిర్ రహ్మతుల్లాహ్ అలై జెండా గద్దె వరకు ముస్లిం యువకులు భక్తి శ్రద్ధలతో అల్లాహ్ కీర్తనలతో పాత వ్యవసాయ మార్కెట్ వెనకాల ఉన్న జెండా గద్దె వద్ద ప్రతిష్ఠించారు.అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముస్లింల మత గురువు మౌలానా మొహమ్మద్ జహీరుల్ ఖాద్రి , మౌలానా నసీర్ ఖురేషి ధార్మిక తేజోమయ ఉపన్యాసం చేసినారు... ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎంఏ రషీద్,స్ఫూర్తి యూత్ అధ్యక్షుడు ఎంఏ ఆబిద్, వైస్ ప్రెసిడెంట్ మును, కోశాధికారి షఫీ,సహాయ కార్యదర్శి నయీమ్, సాదిక్, ఆర్మీ సలీం, ఫయాజుద్దీన్, సైఫుద్దీన్, కైఫ్,తాజుద్దీన్,
యూత్ కమిటీ పాటు ముస్లిం యువకులు పాల్గొన్నారు...

## జిన్నారం మండలంలోని గల 21 మంది లబ్ధిదారుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరువు శాసనసభ్యులు
- కుంచాల ప్రభాకర్ జిల్లా మాజీ వైస్ చైర్మన్ జిల్లా పరిషత్ సంగారెడ్డి
- దమ్మ గోని రవీందర్ గౌడ్ జిన్నారం మండలతాజా మాజీ ఎంపీపీ అధ్యక్షులు
- వడ్డే కృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు
- పొట్టి భాస్కర్ మాజీ ఎంపీ టి సి జిన్నారం
- దాసరి శ్రీకాంత్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్

**కబురు న్యూస్, సంగారెడ్డి జిల్లా నవంబర్02..**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన



సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంజూరైన 21 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దసరి శ్రీకాంత్ రెడ్డి, పుట్టి భాస్కర్ జిన్నారం మాజీ ఎంపీటీసీ సుంకరబోయిన మహేందర్, ఎనగండ్ల నరేందర్, సోలక్ పల్లి మహేందర్ ఎర్రవాలి ప్రవీణ్, పల్నాటి భాస్కర్, మాజీ ప్రజా ప్రతినిధులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ వైద్యుడు

**- సామాజిక కార్యకర్త - గట్టు సాయిరాం**



**కబురు న్యూస్, జమ్మికుంట నవంబర్ 2**

జమ్మికుంట పట్టణంలో వాత్సల్య పిల్లల హాస్పిటల్ లో వారం రోజుల క్రితం జరిగిన సంఘటనను ఇప్పటివరకు కూడా జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకుండా ఉండటం జమ్మికుంట పట్టణంలో ఒక ప్రశ్నార్ధకంగా మారింది దీనిని బట్టి చూస్తే వైద్యాధికారులు వాత్సల్య పిల్లల హాస్పిటల్ కు కొమ్ము కాస్తున్నారా అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ పెట్టి నాణ్యత లేని వైద్యాన్ని అందిస్తూ లాభార్జన ధ్యేయంగా అధిక మొత్తంలో 300 రూపాయల ఓపి ఫీజు తీసుకుంటూ టెస్టులు, మెడిసిన్స్, రాస్తూ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తు మమ్ములను అడిగే వారు లేరని వ్యవహరిస్తున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై తక్షణమే జిల్లా వైద్యాధికారులు స్పందించి చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కి మరియు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నాం

## కుల గణన విధులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు కేటాయించడం చాలా తప్పిదం.....



**- వరంగల్ హనుమకొండ జిల్లా లంబాడీ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్ ప్రభుత్వానికి డిమాండ్**

**కబురు న్యూస్, వరంగల్ నవంబర్ 2**

ఇప్పటికే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తక్కువగా ఉన్నారు. ఒంటి పూట బడి పెట్టి ప్రాథమిక పాఠశాలలకు మూసివేయాలనిడడం గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాలలో పొద్దున నడపడం మధ్యాహ్నం మూసివేయడం వలన, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి క్రమేనా హై స్కూల్లో కూడా విద్యార్థుల సంఖ్య తగ్గడం జరుగుతుంది...మధ్యాహ్నం వేళ కులగణన చేస్తే ఇంటి వద్ద ఎవరుంటారు అందరూ పనులకు వెళుతుంటే పిల్లలు మధ్యాహ్నం పూట ఎక్కడ ఉంటారు...హై స్కూల్ లలో అన్ని సబ్జెక్టులకు డబుల్ హాండ్స్ ఉన్నారు. ఈ కుల గణన విధులు ఎక్కువ ఉపాధ్యాయులకు ఇచ్చి తక్కువ రోజులలో కంప్లీట్ చేయాలని ఆలోచన రావాలి అయినా ఒక గ్రామంలో యుపిఎస్ ఉంది అక్కడ ఎవరు విధులు నిర్వహించాలి ఎండాకాలం సెలవులలో బదిలీలు ప్రమోషన్లు ఇవ్వకుండా పాఠశాల పని దినాలలో ప్రమోషన్లు ట్రాన్స్ఫర్లు ఇచ్చి ఇన్ని రోజులు అంతంత మాత్రమే గురు నడుస్తున్నాయి కాబట్టి అన్ని సంఘ నాయకులు దృష్టిలో పెట్టుకొని ఈ కులగణన విధులను అందరు చేసే విధంగా ప్రభుత్వంతో చర్చించి ఈ ప్రాథమిక పాఠశాలను కాపాడే దిశగా ఆలోచించండి అని లంబాడి లైవ్ ఐక్య వేదిక ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్ హనుమకొండ జిల్లా ఇంచార్జ్ భూక్య మోహన్ నాయక్ జిల్లా కోఆర్డినేటర్ అజ్మీర వెంకటేష్ జిల్లా యూత్ వింగ్ ఇంచార్జ తిరుపతి నాయక్ స్టేట్ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ బానోత్ రవీందర్ నాయక్ మాట్లాడడం జరిగింది

## లంబాడీల లైవ్ ఐక్య వేదిక యూత్ వింగ్ ఇంచార్జ్ కరంటోత్ శిరీష-తిరుపతి నాయక్ కుమార్తె క్రితీక మొదటి జన్మదిన వేడుక



**కబురు న్యూస్, హనుమకొండ నవంబర్ 2**

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం ఇంద్రమ్మ కాలనీలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లంబాడీల లైవ్ ఐక్య వేదిక ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ లావుడియ పల్లవి రాజు నాయక్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న లంబాడీల లైవ్ ఐక్య వేదిక రాష్ట ఆర్గనైజింగ్ సెక్రటరీ బానోత్ రవీందర్ నాయక్,నునావత్ జవహర్ లాల్ జిల్లా ఇంచార్జ్ భూక్యా మోహన్ నాయక్ బిల్డర్ భూక్యా రాజు నాయక్ బోడ రాజేందర్ నాయక్ భూక్యా మురళి నాయక్ లకావత్ రాజ్ కుమార్ నాయక్ మాలోత్ కుమార్ నాయక్ బానోత్ శ్రీను నాయక్ గడిపి జీవన్ మహారాజ్ మాలోత్ ఉమ్ల నాయక్ గుగులోత్ భాస్కర్ నాయక్ కరంటోత్ రవీందర్ నాయక్ కరంటోత్ రాజ్ కుమార్ నాయక్ కరంటోత్ సంతోష్ నాయక్ కార్తీక్ పృథ్వి తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మా కుమార్తె జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన శిరీష తిరుపతి నాయక్ దంపతులు

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన యూత్ నాయకులు...



**కబురు న్యూస్, హుజురాబాద్ /వీణవంక, నవంబర్ 2.**

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు, హుజురాబాద్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ యాదవ్ రక్తదానం చేశారు. తెలంగాణ నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాట చేసిన వ్యక్తి బల్మూరు వెంకట్ అని కొనియాడారు. ఈ జన్మదిన వేడుకలలో యూత్ నాయకులు సందీప్, సుమన్, సింగిరెడ్డి రంజిత్,అన్వేష్, అజయ్,బాబర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ని సన్మానించిన మైనారిటీ నాయకులు...!



**కబురు న్యూస్, జమ్మికుంట నవంబర్ 2**

**- జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ శుక్రొద్దీన్.**

- జమ్మికుంట : ఇటీవల నూతనంగా నియామకమైన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్గా నియామకమైన సత్తు మల్లేశంను జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ శుక్రుద్దీన్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైశాల మాజీ సర్పంచ్ గాదె శంకర్, చొప్పదండి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్కుల బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొమ్మట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్య



**కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.**

రెడ్డిపల్లి గ్రామానికి చెందిన నక్క రఘుపతి తండ్రి క్రీస్తు శేషులు పాండు వయసు 32 సంవత్సరాలు కులం పద్మశాలి వృత్తి ప్రైవేట్ జాబ్ గ్రామం రెడ్డిపల్లి గారు గత కొన్ని రోజుల నుండి కడుపునొప్పితో బాధపడేవాడు ఆసుపత్రి చూపించిన గాని కడుపునొప్పి తగ్గలేదు ఇంటికి రావడంలో కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక తేదీ 30 10 2024 నాడు మధ్యాహ్నం సమయంలో తన వ్యవసాయ భూమి వద్ద గుర్తు తెలియని పురుగుల మందు తాగి పడి ఉండగా మృతుడి అన్నకు రఘుపతి చూసి ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రి నందు నిన్న మధ్యాహ్నం సమయంలో చికిత్స పొందుతూ మరణించినాడు అని మృతుడి తల్లి అగు నక్క చంద్రకళ ఫిర్యాదు మేరకు నర్సాపూర్ ఎస్సై ఎస్ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## రెడ్డిపల్లి లో మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత..

**- వీణవంక ఎస్సై తోట తిరుపతి..**

**కబురు న్యూస్, వీణవంక, నవంబర్ 2.**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో శనివారం ఉదయం ఆటోలో అక్రమంగా, ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వీణవంక పోలీసులు పట్టుకుని, ఆటోతో యుక్తంగా ఇద్దరు వ్యక్తులైన మోటమ్ గణేష్, నీలుగొండ నంబయ్య లను పోలీస్ స్టేషన్ తరలించి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని, వీణవంక ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను స్పందన అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించిన ఎన్ ఎస్ యు నాయకులు




**కబురు న్యూస్, జమ్మికుంట నవంబర్ 2**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో అనాధ పిల్లలతో కేక్ కట్ చేయించి,వారికి అల్పాహారం, పండ్లు మరియు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది...అనంతరం ఇమ్రాన్ మాట్లాడుతూ వెంకట్ జన్మదినాన్ని పురస్కరించుకుని వారు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి విద్యార్థి స్థాయి నుండి చేసిన సేవలు మరియు విద్యార్థులు, నిరుద్యోగుల కోసం చేసిన త్యాగాలు మరవలేనివని మరియు కరోణా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆనాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వంతో విద్యార్థుల కోసం కొట్లాడి ,పక్కటి యముకులు విరిగిన కాని పోరాటం ఆపకుండ కొనసాగించారు..పలు మార్లు ఆనాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం అక్రమంగా ఎన్ని సార్లు జైలుకు పంపించిన అదరకుండ ,బెదరకుండా విద్యార్థుల,నిరుద్యోగుల కోసం పోరాడిన తీరు హర్షనీయమని కొనియాడారు..వెంకట్ అన్న చేసిన సేవలను గుర్తించి స్వయంగా రాహుల్ గాంధీ ఏమ్మెల్సీ పదవిని ఇస్తే యువకులకు ప్రోత్సాహం,మనో ధైర్యం ఉంటుందని ఆలోచించి పెద్దల సభకు చిన్న వాడిని పంపించారు..ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ మరియు హుజురాబాద్ నియోజకవర్గ ఎన్ ఎస్ యూ ఐ సీనియర్ నాయకులు ఎం.డి. జియఉల్ అలీ,అరుణ్ కుమార్ , నిఖిత్,రామ్ చంద్ర, అశోక్, అఖిల్, దీపక్, విష్ణు,రమేష్, శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వానికి ఒక ప్రణాళిక అంటూ లేదు , ఇక్కడ చూస్తే ఫీల్డ్ మీద ఒకటుంది ప్రభుత్వమేమో అర చేతిలో వైకుంఠం చూపిస్తుంది





**కబురు న్యూస్, మెదక్ నర్సాపూర్.**

ఇదేనా రోల్. మోడల్:నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి కుల్చారం:వరిగొంతం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సునితారెడ్డి ఈ సందర్బంగా ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇక్కడ రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇరవై ఐదు నుండి ముప్పై రోజులవుతున్న వరిధాన్యం ఎత్తి వేయలేదు, రైస్ మిల్స్ అలర్ట్ కాలేదు , మిలర్లను వివరణ కోరగా వారేమో ప్రభుత్వం బ్యాంక్ గ్యారెంటీ ఎవ్వమంటున్నా రంటున్నారు , అదే విధంగా ప్రభుత్వం సన్న వడ్లు మాత్రమే కొనమంటున్నారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు అంసాన్ పల్లి తాండా కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి చూస్తే కొనుగోలు చేసిన ధాన్యం తడిసి మొలకలెత్తుతున్నటన్నారు,రైతులకు రైతు భందు లేదు రైతు భరోసా లేదు , ప్రభుత్వం ఇకనైనా రైతు పక్షాన ఉండాలన్నారు అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని వెంటనే గోడన్లు ఏర్పాటు చేసి ఎత్తి వేయాలని ఎటువంటి షరతులు లేకుండా సన్నవడ్లకు దొడ్డువడ్లకు కూడా ఐదు వందల రూపాయల బోనస్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు

## స్మశానవాటిక సుందరికరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా**





ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా స్మశానవాటికలో సుమారు కోటి రూపాయల నిధులతో జరుగుతున్న సుందరికరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిఎచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శంశిగుడా స్మశానవాటికలో ఇప్పటికే ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయిందని అన్నారు. స్మశాన వాటికలో మొక్కలను పెంచి ఉద్యానవనం ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలియచేసారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, ఏఇ రాజీవ్, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బల్మూరి జన్మదినం సందర్భంగా మహా అన్నదానం.





**- నేటి యువతకు ఆదర్శం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్.**
**- కాంగ్రెస్ ఓబీసీ నేత తంగెళ్ల కృష్ణమోహన్**

కబురు న్యూస్, జమ్మికుంట నవంబర్ 2

జమ్మికుంట పట్టణంలో శనివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను ఓబీసీ నేత తంగేళ్ల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి వాడలో గల శివాజీ విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ, విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేస్తూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసి విద్యార్థుల సంక్షేమ కోసం పని చేసిన యువ నాయకుడు బల్మూరి వెంకట్ అని ఆయన అన్నారు. ఎక్కడ సమస్య ఉన్న అక్కడ తాను ఉండి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడంలో బల్మూరి వెంకట్ కు సాటి ఎవరూ లేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో పది సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో జరిగినా అన్యాయాలను ఎండగట్టి ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభం తేవడానికి తన వంతు ప్రయత్నం చేసిన యువ నాయకుడు వెంకట్ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుంది అనడానికి నిదర్శనం ఎమ్మెల్సీ బల్మూరి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని పార్టీని నమ్ముకున్న వారికి మంచి రోజులు వస్తాయని ఆయన తెలిపారు. అనంతరం జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ, బల్మూరి వెంకట్ కు మంచి భవిష్యత్తు ఉందని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని పార్టీలో సముచిత స్థానం కల్పించిన అధిష్టానానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు తంగేళ్ల కృష్ణమోహన్ మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం కొండరాజు ఉడత రమేష్ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర కులగణన సర్వేను విజయవంతం చేయండి..ప్రణవ్..

కబురు న్యూస్, హుజురాబాద్ నవంబర్ 2

**- పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు.**
**- కులగణన చరిత్రలో ఒక మైలురాయి.**
**- పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని పనులు పది నెలల్లో చేసి చూపించాం.**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కులగణన సర్వే ఒక బృహత్తర కార్యక్రమమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ అన్నారు.కరీంనగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఆయన పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారి భవిష్యత్తును నిర్ణయించేవని ఇందుకు ముందుగా ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేను ప్రతి ఒక్కరూ పాల్గొనేలాగా అందరూ కృషి చేయాలని కోరారు.ఈ సర్వే పట్ల అవగాహన లేని నాయకులు ఊర్లో పెళ్లికి కుక్కల హడవిడిలా ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని,సంబంధం లేని విషయాలకు ముడి పెట్టుకొని మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పది నెలల్లో చేసి చూపెట్టమని ఇది ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పురుమల్ల శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్,సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ సత్తు మల్లేష్,మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తూముకుంట అంక్ష రెడ్డిని కలిసిన జిన్నారం గుమ్మడిదల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు

**- భవిష్యత్ కార్యాచరణ పై సమీక్ష నిర్వహించిన**
**- రామచంద్రగుప్త గుమ్మడిదల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు**
**- జింక గణేష్ జిన్నారం మండల యువజన కాంగ్రెస్ నాయకులు**

కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా నవంబర్ 2.



జిన్నారం మండలంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కంటెస్టెంట్ తూముకుంట అంక్ష రెడ్డి నీ గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ముక్కల రామచందర్ గుప్తా జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు జింక గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా చర్మానించడం జరిగింది,అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకురాలుగా పోటీల్లో ఉన్నందుకుగాను పలు విషయాల పైన చర్చించడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా గెలుపొందిన వెంటనే యువజన కార్యక్రమాలు యువజన సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కార దిశగా కార్యక్రమాలను కొనసాగించుటకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నానని ఈ సందర్భంగా ఆంక్ష రెడ్డి తెలియజేయడం జరిగింది, జిన్నారం మండలం గుమ్మడిదల మండలం యువజన నాయకులు ముక్క రామచంద్ర గుప్తా, జింక గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అంచలంచలుగా అభివృద్ధి పరచుటకు నిరంతర కృషి చేయాలని యువజన విభాగాన్ని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ముందు స్థాయిలో ఉంచాలని రాష్ట్రంలో సామాజిక కార్యక్రమాలతో పాటు యువజన కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకు పోవడం కోసం మా శక్తి వంచన లేకుండా పనిచేస్తూ గొప్ప విజయాన్ని సాధిస్తామని ఈ సందర్భంగా ఇరువురు అంశ రెడ్డి సమక్షంలో తెలియడం జరిగింది,రాష్ట్రంలో వివిధ జిల్లాల వారీగా యువజన విభాగం బలోపేతానికి విస్తృతస్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సూచించడం జరిగింది.

# విద్యార్థి చేతి పై మంటలు లేపుతున్న నరేష్,విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడాలి,

కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.నవంబర్ 2.

**సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,**





నర్సాపూర్: విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ మండల పరిధిలోని కస్తూర్బా బాలికల విద్యాలయం నందు వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్, ఏఎస్ఐ కృష్ణ, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మమత,పోలీస్ సిబ్బంది మోహన్, గోపాల్, ప్రణతి, శ్రీకాంత్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఘన్ముక్ల లో మొక్కలు నాటిన ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు..



**- యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి.**

కబురు న్యూస్,వీణవంక, నవంబర్ 2.

వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామంలో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో “ఏక్ పెడ్ మా కె నామ్” కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలోని రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎం.పి.టి.సి నాగిడి సంజీవరెడ్డి, కాంతాల రాజిరెడ్డి, యూత్ సభ్యులు మల్లేష్,విజయ్,అజయ్,శ్రావణ్,అఖిల్,విజ్ఞేష్,రంజిత్,అరవింద్,రాజు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# మాల ఉప కులాల ఐక్య సమ్మేళనాన్ని విజయవంతం చేయండి.



కబురు న్యూస్, వీణవంక, నవంబర్ 2.

వీణవంక మండల కేంద్రంలో మాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ.. మాల ఉపకులాల ఐక్యత అభివృద్ధి సమ్మేళనం చేయాలని, ఈనాటి పోటీ ప్రపంచంలో తెలంగాణ రాష్ట్రంలో మాలలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని,ముఖ్యంగా గత 40 సంవత్సరాల నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ రంగంలో కూడా అంద లేదు. గత 20 సంవత్సరాల నుండి విద్య,ఉద్యోగ రంగాలలో కూడా చాలా వెనుకబడి ఉన్నామని, దీనికి గల కారణం గణాంకాల (లెక్కల) ఆధారంగా చెప్పడం జరుగుతుందని,రానున్న కాలంలో విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపారం, సాంకేతిక, రాజకీయ రంగాలలో ముందుకు సాగడానికి మాలలందరు ఒకే వేదికగా ఉండాలని, నవంబర్ 3వ తేదీన ఆదివారం కరీంనగర్ లో పద్మనాయక ఫంక్షన్ హాల్ యందు జరుగు, మాల ఉపకులాల ఐక్య సమ్మేళనము జయప్రదం చేయలని , దీనికి మేధావులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగస్తులు, న్యాయవాదులు, మహిళలు, కవులు , కళాకారులు యువకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలుక ఆంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి , పోతుల రాజరత్నం జిల్లా వైస్ ప్రెసిడెంట్ , కర్నే నర్సయ్య వీణవంక మాల మహానాడు మండల అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ వీణవంక మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి , పోతుల నర్సయ్య,గౌరవ అధ్యక్షులు వోరెం రవీందర్ మాల సంఘం అధ్యక్షుడు వోరెం సురేష్ , రెడ్డి మల్ల రమేష్, అభిషేక్ అక్షిత్ ,అజంత్ , ప్రదీప్ , వివిధ గ్రామాల అధ్యక్షులు ,ఉప అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అన్నదాశ్రయంలో ఎమ్మెల్సీ బల్మూరి జన్మదిన వేడుకలు...

**- ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్**

కబురు న్యూస్,జమ్మికుంట /వీణవంక, నవంబర్ 2.






జమ్మికుంట మండలం కొత్తపల్లి గ్రామంలోని స్పందన అనాధ ఆశ్రమంలో శనివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనాధ పిల్లలతో కేక్ కట్ చేయించి,వారికి అల్పాహారం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఇమ్రాన్ మాట్లాడుతూ... ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి విద్యార్థి స్థాయి నుండి చేసిన సేవలు, విద్యార్థులు, నిరుద్యోగుల కోసం చేసిన త్యాగాలు మరవలేనివని, కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంతో విద్యార్థుల కోసం కోట్లాడి ,పక్కటి యముకులు విరిగిన కాని పోరాటం ఆపకుండకొనసాగించారు..పలు మార్లు ఆనాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం అక్రమంగా ఎన్ని సార్లు జైలుకు పంపించిన అదరకుండ ,బెదరకుండా విద్యార్థుల,నిరుద్యోగుల కోసం పోరాడిన తీరు హర్షనీయమని కొనియాడారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చేసిన సేవలను గుర్తించి స్వయంగా రాహుల్ గాంధీ ఎమ్మెల్సీ పదవిని ఇస్తే యువకులకు ప్రోత్సాహం,మనో ధైర్యం ఉంటుందని ఆలోచించి పెద్దల సభకు పంపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, హుజురాబాద్ నియోజకవర్గ ఎన్ఎస్యుఐ సీనియర్ నాయకులు ఎం.డి. జియఉల్ అలీ,అరుణ్ కుమార్ , నిఖిత్,రామ్ చంద్ర, అశోక్, అఖిల్, దీపక్, విష్ణు,రమేష్, శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# నా కెరీర్‌లో నమ్మలేని క్షణాలివి!

కబురు సినిమా నవంబర్ 2..

'కంగువా'తో మరికొద్ది రోజుల్లో అగ్రకథానాయకుడు సూర్యతో కలిసి తెరపై సందడి చేయడానికి సిద్ధమవుతోంది బాలీవుడ్ తార దిశా పటాని. ఈ ఫాంటసీ యాక్షన్ చిత్రంలో ఏంజెలీనా అనే పాత్రలో సందడి చేయనుందామె. ప్రచార కార్యక్రమంలో భాగంగా.. ఈ చిత్రంలో నటించడం గురించి తన ఉత్సాహాన్ని పంచుకుంది దిశ. "నా కెరీర్‌లో ఇప్పటికీ నమ్మశక్యం కానీ క్షణాలు ఇవి. ఎందుకంటే నేను ఈ చిత్రంలో అద్భుతమైన వ్యక్తులు, దర్శకుడు, నటులతో కలిసి పని చేశాను. తక్కువ సమయంలోనే మేమంతా ఒక కుటుంబంలా అయ్యాము. చిత్రబృందం సహకారంతోనే ఎన్ని సవాళ్లు ఎదురైనా చిత్రీకరణను పూర్తిచేయగలిగాను. తన సినిమాలో నటీనటులు సెట్స్‌కి వచ్చినప్పుడు సంతోషంగా పనిచేసుకోవాలని కోరుకుంటున్నాని దర్శకుడు శివ నాకు తొలి రోజే చెప్పిన మాటలు ఇవి. షూటింగ్ సమయంలో నన్ను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారు. సూర్యతో కలిసి పనిచేయడం నా జీవితంలో మర్చిపోలేని ఓ మంచి అనుభవం. ఆయన కంటే తన కళ్లు ఎక్కువగా మాట్లాడతాయి. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. బాబీదేవోల్, జగపతి బాబు.. ఇలా చాలా మంది లెజెండ్స్‌తో కలిసి పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాన"ని చెప్పుకొచ్చింది. శివ దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవంబరు 14న విడుదలకు సిద్ధంగా ఉంది.



# కమల్‌హాసన్‌ను మెచ్చుకున్న రజనీకాంత్

కబురు సినిమా నవంబర్ 2..

శివ కార్తికేయన్, సాయిపల్లవి  జంటగా నటించిన చిత్రం 'అమరన్' రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించారు. రాజా కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై కమల్ హాసన్ దీనిని నిర్మించారు. ఈ నేపథ్యంలోనే అగ్ర కథానాయకుడు రజనీకాంత్ కోసం చిత్రబృందం స్పెషల్ స్క్రీనింగ్ ఏర్పాటు చేసింది. సినిమా చూసిన వెంటనే ఆయన కమల్‌హాసన్‌కు ఫోన్ చేసి అభినందించారు. అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని మెచ్చుకున్నారు. అలాగే, ప్రత్యేకంగా చిత్రబృందాన్ని కలిశారు. టీమ్ వర్క్‌ను ప్రశంసించారు. నటీనటుల యాక్టింగ్, సినిమా మేకింగ్ బాగుందని చెప్పారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. కొన్ని ఫొటోలు షేర్ చేసింది.2014లో జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాటం చేస్తూ మరణించిన వీరుడు మేజర్ ముకుంద్ వరద రాజన్ జీవిత కథతో 'అమరన్' చిత్రాన్ని తెరకెక్కించారు. వరదరాజన్‌గా శివ కార్తికేయన్ నటించగా, భార్య ఇందు రెబెకా జాన్ వర్ఘీస్ పాత్రలో సాయిపల్లవి నటించారు. దీపావళి కానుకగా గురువారం ఈసినిమా విడుదలైంది. ఆర్మీ అధికారిగా శివ కార్తికేయన్ యాక్టింగ్‌ను సినీ ప్రియులు మెచ్చుకున్నారు. ముఖ్యంగా ఇందుగా సాయిపల్లవి నటన ప్రేక్షకుల హృదయాలను తాకింది. క్లైమాక్స్ సన్నివేశాలు చూస్తూ ప్రేక్షకులు కన్నీళ్లు పెట్టుకున్న దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. తొలిరోజు ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.42.3 కోట్ల గ్రాస్ వసూలు చేసిందని టీమ్ ప్రకటించింది.




# రింగ్ మాస్టర్ వచ్చేశాడు

## మట్కా ట్రైలర్ రిలీజ్

### 14న ప్రేక్షకుల ముందుకు రానున్న మూవీ

కబురు సినిమా నవంబర్ 2..

మెగా హీరో వరుణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం మట్కా . పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా ఈ ట్రైలర్‌ను పంచుకున్నారు. "సర్కస్‌లో జోకర్‌ను చూసి జనం అంతా నవ్వుతారు చప్పట్లు కొడతారు. కానీ ఒక చిన్న కర్ర పట్టుకుని అదే సర్కస్‌లో పులులను, సింహాలను ఆడించేవాడు ఒకడు ఉంటాడు. అలాంటోడే వీడు రింగ్ మాస్టర్". అంటూ మాస్ ఎలివేషన్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఇక ట్రైలర్ చూస్తే.. గ్యాంబ్లింగ్ నేపథ్యంలో రాబోతున్నట్లు తెలుస్తుండగా.. వరుణ్‌తేజ్ 'వాసు' అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.  1958-1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సం'ఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

# 'ఫ్యామిలీస్టార్' ఫొటో ఎడిట్..

## ఆగ్రహం వ్యక్తంచేసిన మృణాల్ ఠాకూర్

కబురు సినిమా నవంబర్ 2..

'ది ఫ్యామిలీ స్టార్' పోస్టర్ ఎడిట్ చేసిన ఓ నెటిజన్‌పై నటి మృణాల్ ఠాకూర్  ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది తనకు ఏమాత్రం నచ్చలేదన్నారు. ఇలా చేయడం భావ్యం కాదని ఆమె పేర్కొన్నారు. ఇంతకీ ఆ నెటిజన్ ఏం చేశాడంటే..? దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సౌఖిన్ (ఇన్‌స్టాగ్రామ్ ఖాతా పేరు) అనే వ్యక్తి ఇన్‌స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేశాడు. ' ది ఫ్యామిలీ స్టార్' దీపావళి (గత ఏడాది దీపావళికి సంబంధించింది) పోస్టర్‌ను అతడు ఎడిట్ చేశాడు. విజయ్ దేవరకొండ స్థానంలో తన ఫొటోని పెట్టి.. మృణాల్‌తో కలిసి టపాసులు కాలుస్తున్నట్లు క్రియేట్ చేశాడు. "దీపావళి ఫొటో ఎడిటింగ్.. బాలీవుడ్ నటి ఫొటోషూట్" అని పేర్కొన్నాడు. ఇది కాస్త మృణాల్ కంట పడింది. దీనిని చూసి ఆమె అసహనానికి



గురయ్యారు. వెంటనే ఆ పోస్ట్‌కు రిప్లై ఇచ్చారు. "బ్రదర్.. మీకు మీరే ఎందుకు తప్పుడు భరోసా ఇచ్చుకుంటున్నారు? మీరు చేసిన పని బాగుందనుకుంటున్నారా? ఇది ఏమాత్రం బాలేదు!!" అని తెలిపారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ అతడి తీరుని తప్పుబడుతున్నారు. ఇలా చేయడం కరెక్ట్ కాదని ఆ నెటిజన్‌కు సూచిస్తున్నారు. విజయ్ దేవరకొండ – మృణాల్ ఠాకూర్  జంటగా నటించిన చిత్రం ' ది ఫ్యామిలీ స్టార్'. పరశురామ్ దర్శకత్వం వహించారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు దీనిని నిర్మించారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిగా గోవర్ధన్ పాత్రలో విజయ్ దేవరకొండ.. ధనవంతుల అమ్మాయిగా ఇందు పాత్రలో మృణాల్ నటించారు. ఎన్నో అంచనాల మధ్య ఈ ఏడాది ఏప్రిల్ 5న ఇది విడుదలైంది. బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస చిత్రాలు చేస్తున్నారు. 'పూజా మేరీ జాన్', 'హై జవానీ తో ఇష్క్ హోనా హై', 'సన్ ఆఫ్ సర్దార్ 2', 'తుమ్ హీ హో' వంటి చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# మాస్ లుక్

కబురు సినిమా నవంబర్ 2..

'గేమ్ ఛేంజర్'తో సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు రామ్‌చరణ్. ఆయన కథానాయకుడిగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శంకర్ తెరకెక్కించారు. దిల్‌రాజు, శిరీష్ సంయుక్తంగా నిర్మించారు. కియారా అద్వాణీ కథానాయిక. అంజలి, ఎస్.జె.సూర్య, శ్రీకాంత్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచార పర్వంలో భాగంగా ఈ నెల 9న టీజర్ విడుదల చేయనున్నారు. దీపావళి సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో చరణ్ లుంగీ, బనియన్ ధరించి.. కళ్లకు చలువ కళ్లద్దాలు పెట్టుకుని రైల్వే ట్రాక్‌పై కూర్చొని మాస్‌గా కనిపించారు. తన ఎదురుగా కొందరు రౌడీలు ట్రాక్‌పై పడుకొని ఉండటం ఆసక్తి రేకెత్తిస్తోంది. దీన్ని బట్టి సినిమాలో ఓ ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్ ఉన్నట్లు అర్థమవుతోంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ సినిమాలో రామ్‌చరణ్ రెండు కోణాలున్న పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: తిరు.



Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com